భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి

- వైష్ణవ ఆలయాల్లో భక్తుల సందడి
- అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
- పూలు, పండ్లతో అలంకరణ

చేగుంట: కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు చేస్తున్న భక్తులు

రామాయంపేట: మహంకాళి అమ్మవారికి మంగళహారతులు సమర్పిస్తున్న వైశ్యన్ దంపతులు

నిజాంపేట: చల్మెడలో వేంకటేశ్వర స్వామి కల్యాణం చేస్తున్న పురోహితులు

ఆషాఢమాసంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీహరిని దర్శించుకుంటారు. బుధవారం పట్టణాలు, గ్రామాలు, తండాల్లో భక్తులు దేవాలయాలను దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తి శ్రద్ధలతో స్వామివారి నామ స్మరణతో ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆలయాల్లోని అమ్మవార్లను పూలు, పండ్లతో సుందరంగా అలంకరించారు. కొందరు తమ ఇండ్లలో పిండివంటలు చేసుకున్నారు. ఆయా ఆలయాల్లో తొలి ఏకాదశి ప్రాశస్త్యాన్ని పూజారులు భక్తులకు తెలిపారు.

- రామాయంపేట/ నర్సాపూర్/ నిజాంపేట/ చేగుంట/ చిన్నశంకరంపేట, జూలై17:

నర్సాపూర్: తొలి ఏకాదశి పర్వదినాన కుటుంబీకులతో కలిసి శివాలయంలో పూజలు చేస్తున్న జడ్జి అనిత

చిన్నశంకరంపేట: సోమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

చేగుంటలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి

తిరుమల నాథ స్వామి ఆలయలంలో పూజలు

ఊరూరా పీర్ల ఊరేగింపు

- మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- నైవేద్యంగా మలీదా ముద్దల సమర్పణ
- భక్తులకు షర్బత్ అందించిన ముస్లింలు

శివ్వంపేటలో పీర్లను ఊరేగిస్తున్న స్థానికులు

చేగుంట మండలం మక్కరాజిపేటలో పీర్లను గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేటలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు

మోహరం పండుగను పురస్కరించుకుని గ్రామాలు, పట్టణాల్లోని మసీదుల వద్ద ప్రతిష్టించిన పీర్లను బుధవారం పురవీధుల్లో ఊరేగించారు. పీర్లకు మలీద ముద్దలు నైవేద్యంగా సమర్పించారు. ముస్లింలు మసీదులు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాలలో దూద్ పీర్లకు భక్తులు కులమతాలకతీంగా ఊదు, బెల్లం, కుడుకలు, బట్టలు చదివించారు. పీర్లకు పూలమాలలతో సుందరంగా అంలకరిచి డప్పుచప్పళ్ల నడుమ అసైదులా ఆడుతూ ఊరేగించారు. అర్ధరాత్రి వరకూ గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో తిప్పుతూ అల్విదా పాడుతూ సమీపంలోని చెరువులు, కాల్వల వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

- రామాయంపేట/ చిన్నశంకరంపేట/ శివ్వంపేట/ వెల్దుర్తి, జూలై 17

రామాయంపేటలో పట్టణవాసులకు షర్బత్ అందజేస్తున్న ముస్లిం, మైనార్టీలు

వెల్దుర్తి: మంగళపర్తిలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు

రామాయంపేటలో..

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం


పాపన్నపేట: బాచారంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

మెదక్‌రూరల్, జూలై 17: ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని పేరూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో నగేశ్ మృతి చెందాడు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి రూ.2 లక్షల చెక్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయనతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, అనిల్, పుట్టి నర్సింలు తదితరులు ఉన్నారు

పాపన్నపేటలో..

పాపన్నపేట, జూలై 17: రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారని ఎమ్మెల్యే రోహిత్ తెలిపారు. మండలంలోని బాచారం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. వారి కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అంతకు ముందు చిత్రయల్ చౌరస్తాలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం పాపన్నపేట ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్, శ్రీకాంతప్ప, గోపి, శ్రీనివాస , నర్సింలు, శ్రీనివాస్ చౌదరి, బొజ్జా ప్రవన్ నరేందర్‌రెడ్డి, అమర్‌సేన రెడ్డి తదితరులు ఉన్నారు.

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్‌రూరల్: పేరురూలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

బొజ్యతండాలో ఆర్థికసాయం చేస్తున్న దృశ్యం

శివ్వంపేట, జూలై 17: మండలంలోని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. బుధవారం మండలంలోని బొజ్యతండా పంచాయతీలో అనారోగ్యంతో మృతి చెందిన మాలోత్ సాజీ కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న ఎల్.సుగుణ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్, నగేశ్, పాండు, కుమార్, మాలోత్ సురేశ్, జగన్, లక్ష్మణ్, శాంతి ఉన్నారు.

చేగుంటలో..

చేగుంట, జూలై 17: చేగుంటకు చెందిన గోల్కొండ చక్రపాణి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ రూ. ఆర్థిక సాయం అందించారు. ఆయనతో సంద్రుగు రవి, సంతు తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందస్తున్న సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్

కొనసాగుతున్న రైతుల నిరాహార దీక్ష

నిరాహార దీక్షలో కూర్చున్న బ్రాహ్మణపల్లి రైతులు, తదితరులు

నర్సాపూర్, జూలై 17: నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 6వ రోజుకు చేరింది. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు దీక్షలో పాల్గొన్నారు. కొండపోచమ్మ సాగర్ కెనాల్‌కు భూములు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు యాదా గౌడ్ రైతులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రైతులు రామకృష్ణ, కొండల్, నరసింహారెడ్డి, మహేశ్‌గౌడ్, స్వామి, అర్జున్, శ్రీకాంత్‌రెడ్డి, నగేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

తప్పిపోయిన మానసిక రోగి అప్పగింత

పాపన్నపేట, జూలై 17: తప్పిపోయిన మానసికస్థితి సరిగా లేని యువకుడిని చేరదీసి, అతని కుటుంబీకులకు అప్పగించిన ఘటన పాపన్నపోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన గుల్షన్ (20) 18 రోజుల కిత్రం తప్పిపోయాడు. 4 రోజుల కిత్రం కుర్తివాడ గేటు వద్దకు వచ్చాడు. స్థానికులు గుల్షన్‌ను దొంగగా అనుమానించి, దాడి చేసి వెళ్లగొట్టారు. అక్కడి నుంచి పాపన్నపేట పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న హైమాద్ హోటల్ ముందుకు వచ్చి సొమ్మసిల్లి పడిపోయాడు. ఇది గమనించి పాపన్నపేటకు చెందిన హైమాద్ అతడి వివరాలు తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు ఫోన్ చేశాడు. గుల్షన్ వివరాలు, ఫొటో పంపించాడు. వారి కుటుంబీకులు బుధవారం పాపన్నపేటకు వచ్చి గుల్షన్‌ను వారి సొంత ఊరికి తీసుకెళ్లారు.

భగీరథ పైపులైన్ పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సాపూర్ మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పైపులైన్ రిపేర్ చేస్తున్న సిబ్బంది

నర్సాపూర్, జూలై 17: మున్సిపాలిటీలోని నమాజ్ గడ్డ వద్దనున్న మిషన్ భగీరథ పైపులైన్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జైత్‌రాం నాయక్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమాజ్ గడ్డ వద్దనున్న వాటర్ ట్యాంక్ నుంచి మున్సిపాలిటీలోని 7, 8, 9 వార్డుల్లో 800 ఇండ్లకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేస్తామన్నారు. హైదర్ సేట్ తన పొలానికి నీటిని తరలించేందుకు పైపులు వేసుకునే క్రమంలో మిషన్ భగీరథ పైపులైన్ ధ్వంసమైందని, రిపేర్ చేయించమని కోరగా నిరాకరిస్తున్నాడని తెలిపారు. దీంతో 7, 8, 9 వార్డుల ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. హైదర్ సేట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కోరారు. అనంతరం ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు మున్సిపల్ సిబ్బందితో కలిసి మిషన్ భగీరథ పైపులైన్‌ను సరిచేశారు.

ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం

ఆర్టీసీ ఉద్యోగులను సన్మానిస్తున్న మెదక్ డీఎస్పీ రాజేశ్, డీఎఫ్‌వో రవీందర్

నర్సాపూర్/మెదక్ అర్బన్, జూలై 17: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభను బుధవారం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనభరిచిన నర్సాపూర్ డిపో డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్‌వైజర్లను మెదక్ డీఎస్పీ రాజేశ్, డీఎఫ్‌వో రవీందర్ సన్మానించారు. డైవర్లకు డ్రైవింగ్ మెళకువలు వివరిస్తూ అడవిలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్లు పాటించాల్సిన నియమ నిబంధనలు తెలిపారు. కార్యక్రమంలో సిస్టం ఇన్‌చార్జి వెంకట్‌గౌడ్, కండక్టర్లు కొండాగౌడ్, శ్రీనివాస్, పరశురాం యాదవ్, బీఎంఎస్ రెడ్డి, రాజిరెడ్డి, డ్రైవర్లు శ్రీకాంత్, చంద్రయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

వృద్ధుడికి జూనియర్ సివిల్ జడ్జి సాయం

నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ దవాఖానలో వృద్ధుడిని అడ్మిట్ చేయిస్తున్న జడ్జి అనిత

నర్సాపూర్, జూలై 17: అనారోగ్యంతో పడి ఉన్న వృద్ధుడిని దవాఖానలో చేర్పించి, వైద్య సేవలందేలా చేసి జూనియర్ సివిల్ జడ్జి అనిత మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని రుస్తుంపేట్ గ్రామానికి చెందిన వీరయ్యకు నా అనేవాళ్లు లేక నర్సాపూర్‌లో భిక్షాటన చేస్తూ వచ్చిన డబ్బులతో పొట్ట నింపుకునేవాడు. పట్టణంలోని స్థానిక పోచమ్మ ఆలయం వద్ద అనారోగ్యంతో సొమ్మసిల్లి పడిపోయాడు. ఇది స్థానికులు గమనించి అతనికి వైద్యం అందించేందుకు సాయం చేయాలని జడ్జి అనితను కోరారు. ఆమె తక్షణమే స్పందించి వృద్ధుడికి వైద్య సేవలందించి కాపాడాలని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా ఎస్సై పుష్పరాజ్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ భిక్షపతి, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

గురుకులంలో జూనియర్లపై సీనియర్ల దాడి

తూప్రాన్, జూలై 17: తూప్రాన్ మున్సిపల్ పరిధి అల్లాపూర్ టోల్‌ప్లాజా సమీపంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో పలువురు విద్యార్థులు పరస్పర దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ప్రథమ సంవత్సరం విద్యార్థులపై బకెట్లు, పెట్టెలతో దాడులకు పాల్పడగా ముగ్గురు గాయపడినట్లు సమాచారం. గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కాళ్లకల్ గ్రామానికి చెందిన విద్యార్థి రాకేశ్‌కు పొట్ట భాగంలో గాయాలు కావడంతో తూప్రాన్ ప్రభుత్వ దవాఖానలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. దాడులకు గల స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

తల్లిదండ్రులు ఆందోళన చెందొద్దు: గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మురళి

ఇద్దరు విద్యార్థుల మధ్య మనస్పర్థల కారణంగా జరిగిన చిన్న గొడవను పెద్దగా చేస్తున్నారని, ఎవరికీ పెద్దగా గాయాలు కాలేదని గురుకుల పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్ మురళి వివరణ ఇచ్చారు. పోలీసులు కూడా పాఠశాలను సందర్శించారని, విద్యార్థుల తల్లిదండ్రులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గజ్వేల్, జూలై 17: మండలంలోని జాలిగామ గ్రామానికి చెందిన యాదగిరి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

యువత మత్తుకు బానిస కావద్దు

రామాయంపేట, జూలై 17: యువత మత్తుకు బానిస కావద్దని సీఐ వెంకటరాజా గౌడ్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. వాహన కాగితాలు, హెల్మెట్ ధరించాలని తెలిపారు.

ఘనంగా ఏకలవ్యుడి జయంతి

చిన్నశంకరంపేట, జూలై 17: మండలంలోని చందంపేటలో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏకలవ్యుని చిత్రపటానికి సంఘం నాయకులు నర్సింహులు, రమేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రశాంత్, గణేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా భాగవత సప్తాప్రవచనాలు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 17: జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవీధిలో గల ప్రాచీన శివాలయంలో భాగవత సప్తా ప్రవచనంలో బుధవారం 5వ రోజు శ్రీకృష్ణుడి జననం సందర్భంగా నామకరణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీవాండ్ల సాయిబాబ, వైద్య శ్రీనివాస్ శర్మ, ప్రభాకర్ శర్మ పాల్గొన్నారు.

పీఆర్‌సీ హామీని నిలబెట్టుకోవాలి

రామాయంపేట, జూలై 17: ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 40శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. కాని ఇంతవరకు ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఫిట్‌మెంటును ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

మెదక్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ఒకేసారి రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దేనని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హఫీజ్ మొల్సాబ్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు.

బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు

దుబ్బాక,జూలై17: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం దుబ్బాకలోని బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేకువజాము నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగాయి. ఇందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 17 : మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో బుధవారం ఏకాదశి పర్వదిన వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WATER PROOFING
★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: పంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657